నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES

## దరిద్రం కావాలా.. అభివృద్ధి కావాలా..?

- ప్రజలు ఆలోచించి ఓటేయాలి
- తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్సే
- బండి సంజయ్ చేసిందేమీ లేదు
- బీఆర్ఎస్ హయాంలోనే రహదారులన్నీ పూర్తి
- మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

.. 3,14లో



కరీంనగర్‌లో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

మానకొండూర్ ప్రజా ఆశీర్వాద సభకు అశేషంగా తరలివచ్చిన జనం, విజయసంకేతం చూపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



### మానకొండూర్‌లో అందరికీ

# ఒకేసారి దళితబంధు

### అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన

ఉద్యమ నేత కేసీఆర్ అడుగు జాడల్లో పద్నాలుగేండ్లు నడిచిన. ఆయన గొంతుకు ఆటనై.. పాటనై సాగిన. తెలంగాణ వచ్చిన తర్వాత నన్ను ఈ స్థాయికి తెచ్చింది కేసీఆరే. ఆయన ప్రోత్సాహంతో నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపిన. మానకొండూర్‌కు అడగకముందే ఆయన అన్ని ఇచ్చిండు. మిడ్‌మానేరు, అంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్, తోటపల్లి రిజర్వాయర్, రంగనాయక రిజర్వాయర్లు కట్టించిండు. నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు నీళ్లిచ్చి రైతుల సాగునీటి గోస తీర్చిండు. దళితుల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు తెచ్చిండు. ఎస్సీ నియోజకవర్గమైన మానకొండూర్‌లో కూడా దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలి. నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బంధును అందించాలి. నియోజకవర్గ ప్రజలు నన్ను రెండు సార్లు దీవించిన్రు. మీ అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న. ఇపుడు మరోసారి గెలిపించండి.

- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్

- దళితబంధు సాంక్షన్ చేయడమే కాదు, నేనే వచ్చి ఇస్త
- ఆటోలకు ఫిట్‌నెస్ చార్జీలు రద్దు చేస్తున్న
- మూడు సర్వేల్లోనూ రసమయే గెలుస్తున్నడు
- కాంగ్రెసోళ్లు మూడు గంటలే కరెంటు ఇస్తమంటున్రు
- లేదంటే 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటున్రు
- అట్లయితే రైతు బతుకు ఆగమే
- బీజేపీకి ఓటేస్తే మోరిలో వేసినట్టే
- అందుకే ఆలోచించి ఓటువేయాలి
- మానకొండూర్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

.. 2లో

## రసమయిని 70 వేల మెజార్టీతో గెలిపించండి

## హుజూరాబాద్ మాదిరిగానే అమలు చేస్త

హుజూరాబాద్ తరహాలోనే మానకొండూర్ నియోజకవర్గంలో 'దళిత బంధు' ఒకేసారి వర్తింప జేస్తామని, ప్రతి ఇంటికీ అందిస్తామని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. పథకం మంజూరు చేయడమే కాదు, తానే స్వయంగా వచ్చి కూర్చొని అమలు చేస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ వచ్చినప్పుడల్లా ఓ స్కీం ప్రకటిస్తున్నానని, ఇవాళ ఆటో రిక్షా వాళ్లకు శుభవార్త చెబుతున్నానని, ఏడాది కోసారి కట్టే ఫిట్‌నెస్ చార్జీలను రద్దు చేస్తున్నానని ప్రకటించారు. సర్వేలన్నీ రసమయి బాలకిషన్ విజయాన్ని సూచిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలో సోమవారం నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరై, సుదీర్ఘ ప్రసంగాలతో ఆలోచింపజేశారు. ఒకవైపు రసమయి సేవలను కొనియాడుతూనే.. మరోవైపు మానకొండూర్ నియోజకవర్గం 2014 ముందు ఎలా ఉన్నదో.. ప్రస్తుతం ఎలా ఉన్నదో కండ్లకు కట్టినట్లుగా వివరించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ డ్రామాలు, మూడు గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్ల వినియోగం, ధరణి రద్దు వంటి అంశాలను వివరిస్తూనే.. బీజేపీని తూర్పార పట్టారు. మోటర్లకు మీటర్లు పెట్టనందుకు ₹25వేల కోట్ల గ్రాంటు కోత పెట్టిందని, అలాగే ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వలేదని, ఆ పార్టీకి ఒక్క ఓటు కూడా వేయవద్దని పిలుపునిచ్చారు. ఒక వేళ వేస్తే మోరిలో వేసినట్లే అవుతుందని విమర్శించారు. స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చపెట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. ప్రతి ఓటరు తన ఓటును ఆలోచించివేయాలని, ఆగమై ఓటు వేస్తే ఐదేండ్ల భవిష్యత్ అంధకారం అవుతుందని హెచ్చరించారు.

- కరీంనగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ కరీంనగర్ (నమస్తే తెలంగాణ)

### రసమయే గెలుస్తడు

పది రోజులుగా మొదలు పెట్టి నిన్నటి దాకా సర్వేలు చేసిన్రు. ఆ ఫలితాలు నిన్న రాత్రే వచ్చినయి. మూడు సర్వేల్లోనూ మానకొండూర్‌లో రసమయి బాలకిషనే గెలుస్తున్నట్టు వచ్చింది. భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నట్టు సర్వేలు చెబుతున్నయి. మానకొండూర్‌లో మనం గెలిచిపోయినం. ఇప్పుడు చెబుతున్న. ఈ సభతోని.. ఇంత పెద్దసంఖ్యలో హాజరైన మిమ్మల్ని చూస్తే.. రిజల్ట్ డిక్లేర్ అయినట్టే. అందులో ఏమాత్రం అనుమానం లేదు. మీరు రసమయిని 70 వేల మెజార్టీతో గెలిపిస్తే దళిత బంధు పథకాన్ని నేనే వచ్చి ప్రారంభిస్త.

- ముఖ్యమంత్రి కేసీఆర్



తిమ్మాపూర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ కటౌట్‌కు పాలాభిషేకం చేస్తున్న దళిత సంఘం నాయకులు

## మానకొండూర్.. జనభేరి

- ఎల్‌ఎండీలో సభ.. అశేషంగా తరలివచ్చిన జనం
- సుదీర్ఘ ప్రసంగంతో ఆకట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- నాటి దుస్థితిని.. నేటి పరిస్థితిని వివరించిన సీఎం

మధ్యపేజీలో..